అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people




# నేడు ఆవిర్భావ వేడుకలు

- పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న మంత్రి పొంగులేటి
- అమరవీరుల త్యాగస్ఫూర్తికి నివాళిగా వైభవంగా నిర్వహణ
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా యంత్రాంగం

04


మంగళవారం 2, జూన్ 2026 | సంపుటి :03 | సంచిక :113 | పేజీలు :05 | వెల ₹5




# ముగిసిన సరస్వతి పుష్కరాలు

- కాళేశ్వర క్షేత్రంలో ఆధ్యాత్మిక వెల్లువ
- ముగింపు వేడుకల్లో పాల్గొన్న మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- 'కాళేశ్వర వైభవం' పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రముఖులు
- పన్నెండు రోజులపాటు వైభవంగా సాగిన పుష్కరాలు
- చివరి రోజు పోటెత్తిన భక్తులు..
- పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ

05

# అడిషనల్ ఎస్పీ కిషన్‌కు 'మహోన్నత సేవా పురస్కారం'

- మూడు దశాబ్దాల నిష్కళంక సర్వీసుకు దక్కిన అత్యున్నత గౌరవం
- సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ప్రోత్సాహంతోనే ఈ పురస్కారం : బోనాల

02






# గ్రేటర్‌పై గురి

## జీడబ్ల్యూఎంసీ ఎన్నికల్లో విజయమే లక్ష్యం దిశగా కాంగ్రెస్ అడుగులు

- ఒకవైపు అభివృద్ధి పనులను పరిగెత్తిస్తూనే మరోవైపు పార్టీ బలోపేతంపై ఫోకస్
- తాజాగా పార్టీ ముఖ్య నేతలకు డివిజన్ ఇంచార్జి బాధ్యతలు
- వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 24 డివిజన్లకు ఇంచార్జుల నియామకం
- ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారమే లక్ష్యమని నాయిని ప్రకటన
- ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు

అధికార పార్టీ త్వరలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు జీడబ్ల్యూఎంసీ పరిధిలో ఒకవైపు అభివృద్ధి పనులను పరుగు పెట్టిస్తూనే మరోవైపు తమ పార్టీని మరింత బలోపేతం చేయటంపై దృష్టి సారించారు. ప్రధానంగా జీడబ్ల్యూఎంసీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యం దిశగా ముందుకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ప్రతి డివిజన్ కు ఒక ఇంచార్జిని నియమించారు. తమ పార్టీలోని కీలక నేతలకు డివిజన్ ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. 24 డివిజన్లకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీలను నియమించినట్లు ఆయన సోమవారం ప్రకటించారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారమే లక్ష్యంగా డివిజన్లకు నూతన ఇంచార్జులను నియమించినట్లు ఎమ్మెల్యే నాయిని వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరడానికి ఈ నియామకాలు ఉపయోగపడతాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియమితులైన ఇంచార్జులు తమ పరిధిలోని ప్రజలతో నిరంతరం మమేకమై ఉండాలని సూచించారు. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల మధ్య సమన్వయం పెంపొందించడంలో ఇంచార్జులు కీలక పాత్ర పోషించాలని, నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.

– అక్షరదర్బార్, హనుమకొండ

02

అక్షర దర్బార్




# విధి నిర్వహణలో రాణిస్తే గుర్తింపు, రివార్డులు

- వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్
- కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా 'పోలీస్ దర్బార్'
- సిబ్బంది సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని వెల్లడి


అక్షరదర్బార్, హనుమకొండ: విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచే సిబ్బందికి శాఖాపరమైన గుర్తింపుతో పాటు తగిన రివార్డులు లభిస్తాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సిబ్బంది శాఖాపరమైన, వ్యక్తిగత సమస్యల పరిష్కారం కొరకు ప్రత్యేకంగా 'పోలీస్ దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సిబ్బందితో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో, నిజాయితీతో పనిచేయాలని, శిక్షణ కాలంలో నేర్చుకున్న క్రమశిక్షణను విధుల్లో నిరంతరం కొనసాగించాలని సూచించారు. "ప్రభుత్వం అనగానే ప్రజలకు మొదటగా గుర్తుకు వచ్చేది పోలీస్ శాఖే. కాబట్టి మనం చేసే ప్రతి పనినీ సమాజం నిశితంగా గమనిస్తుంది. ప్రస్తుత రోజుల్లో సోషల్ మీడియా ప్రభావం అత్యధికంగా ఉందని, చిన్న తప్పు దొర్లినా, లేదా కొన్నిసార్లు తప్పు చేయకపోయినా పోలీసులకు వ్యతిరేకంగా ప్రచారం జరిగే అవకాశం ఉందని సీపీ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అత్యంత జాగ్రత్తగా, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని, లేనిచో ప్రజల్లో శాఖ పట్ల తప్పుడు సంకేతాలు వెళ్తాయని హెచ్చరించారు.

### సమస్యల పరిష్కారానికి పెద్దపీట

సిబ్బందికి ఎలాంటి శాఖాపరమైన లేదా వ్యక్తిగత సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని సీపీ సన్‌ప్రీత్ సింగ్ భరోసా ఇచ్చారు. ఈ దర్బార్ సందర్భంగా ఖైదీల ఎస్కార్ట్, ఇంక్రిమెంట్ల మంజూరు, పోలీస్ స్టేషన్లలో విశ్రాంతి గదుల ఏర్పాటుతో పాటు పలు రకాల సమస్యలను సిబ్బంది కమిషనర్ దృష్టికి తీసుకురాగా, వాటిపై ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీలు రవి, సురేష్‌కుమార్, శ్రీనివాస్, ఏసీపీలు నాగయ్య, అంతయ్య, సురేంద్ర, పరిపాలనాధికారి సంపత్ కుమార్ పాల్గొన్నారు. ఆర్ఐలు సర్ఫరాజ్ రాజ్, సతీష్, శ్రీధర్, చంద్రశేఖర్, సూపరింటెండెంట్లు యాకూబ్ బాబా, సంధ్య, వహీద్ పాషా, గిరితో పాటు ఆర్ఎస్ఐలు, కమిషనరేట్ పరిధిలోని ఇతర పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

# మున్సిపల్ సేవలను మరింత వేగవంతం చేస్తా

**పరకాల నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన పోతురాజు పవన్**



అక్షర దర్బార్, పరకాల: పరకాల పురపాలక సంఘం నూతన మున్సిపల్ కమిషనర్‌గా గ్రూప్-1 అధికారి పోతురాజు పవన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ సమర్థవంతమైన పాలన అందించాలని వారు ఆకాంక్షించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం కమిషనర్ పోతురాజు పవన్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి, వివిధ శాఖల పనితీరు, పెండింగ్ అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మరింత మెరుగైన మున్సిపల్ సేవలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# గ్రేటర్‌పై గురి

- జీడబ్ల్యూఎంసీ ఎన్నికల్లో విజయమే లక్ష్యం దిశగా కాంగ్రెస్ అడుగులు
- ఒకవైపు అభివృద్ధి పనులను పరిగెత్తిస్తూనే మరోవైపు పార్టీ బలోపేతంపై ఫోకస్
- తాజాగా పార్టీ ముఖ్య నేతలకు డివిజన్ ఇంచార్జి బాధ్యతలు
- వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో 24 డివిజన్లకు ఇంచార్జుల నియామకం
- ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కారమే లక్ష్యమని నాయిని ప్రకటన
- ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు



అక్షరదర్బార్, హనుమకొండ: అధికార పార్టీ త్వరలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ) ఎన్నికలపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు జీడబ్ల్యూఎంసీ పరిధిలో ఒకవైపు అభివృద్ధి పనులను పరుగు పెట్టిస్తూనే మరోవైపు తమ పార్టీని మరింత బలోపేతం చేయటంపై దృష్టి సారించారు. ప్రధానంగా జీడబ్ల్యూఎంసీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యం దిశగా ముందుకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న పశ్చిమ నియోజకవర్గం పరిధిలో ప్రతి డివిజన్ కు ఒక ఇంచార్జిని నియమించారు. తమ పార్టీలోని కీలక నేతలకు డివిజన్ ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. 24 డివిజన్లకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీలను నియమించినట్లు ఆయన సోమవారం ప్రకటించారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారమే లక్ష్యంగా డివిజన్లకు నూతన ఇంచార్జులను నియమించినట్లు ఎమ్మెల్యే నాయిని వెల్లడించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు మరింత సమర్థవంతంగా చేరడానికి ఈ నియామకాలు ఉపయోగపడతాయని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియమితులైన ఇంచార్జులు తమ పరిధిలోని ప్రజలతో నిరంతరం మమేకమై ఉండాలని సూచించారు. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల మధ్య సమన్వయం పెంపొందించడంలో ఇంచార్జులు కీలక పాత్ర పోషించాలని, నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు.

### నియామకమైన ఇంచార్జులు

ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 24 డివిజన్లకు నియమించిన పార్టీ ఇంచార్జిల జాబితాను విడుదల చేశారు. డివిజన్ వారిగా నియామకమైన ఇంచార్జీలు... 4వ డివిజన్ తుడి చందర్, 5వ డివిజన్ కుర వెంకట్, 6వ డివిజన్ నాయిని అమరేందర్ రెడ్డి, 7వ డివిజన్ ఆనంద్, 8వ డివిజన్ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, 9వ డివిజన్ అలువాల కార్తీక్, 10వ డివిజన్ సమీ, 11వ డివిజన్ బోద అన్నాయ్, 29వ డివిజన్ అశోక్ రావు, 30వ డివిజన్ జగన్ మోహన్ రెడ్డి, 31వ డివిజన్ బత్తిని శ్రీనివాస్ రావు, 47వ డివిజన్ విష్ణువర్ధన్ రెడ్డి, 49వ డివిజన్ డాక్టర్ శ్రవణ్ 50వ డివిజన్ కౌటిల్ రెడ్డి, 51వ డివిజన్ గొట్టుముక్కల రమణ రెడ్డి, 53వ డివిజన్, మార్క విజయ్ గౌడ్, 54వ డివిజన్ తాడిశెట్టి విద్యాసాగర్, 57వ డివిజన్ ఈవీ శ్రీనివాస్ రావు, 58వ డివిజన్ శ్రవణ్, 59వ డివిజన్ వరద రాజేశ్వర్ రావు, 60వ డివిజన్ పెరుమాండ్ల రామకృష్ణ, 61వ డివిజన్ తోట రాజ్‌కుమార్, 62వ డివిజన్ తౌటం రవీందర్, 63వ డివిజన్ అజీజ్ ఖాన్.

# అడిషనల్ ఎస్పీ కిషన్‌కు 'మహోన్నత సేవా పురస్కారం'

- మూడు దశాబ్దాల నిష్కళంక సర్వీసుకు దక్కిన అత్యున్నత గౌరవం
- సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ప్రోత్సాహంతోనే ఈ పురస్కారం..



అక్షరదర్బార్, హనుమకొండ: పోలీస్ శాఖలో అత్యుత్తమ, నిరుపమాన సేవలు అందించిన అధికారులకు ప్రకటించే ప్రతిష్టాత్మక "మహోన్నత సేవా పతకం" -2026 కు టిజిఎన్పీడీసీఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్, అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బోనాల కిషన్ ఎంపికయ్యారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన చూపిన అసాధారణ సాహసానికి, అంకితభావానికి ఈ పురస్కారం నిదర్శనంగా నిలిచింది.

**మూడు దశాబ్దాల క్లీన్ రికార్డ్..**

1995 బ్యాచ్‌కు చెందిన డైరెక్ట్ రిక్రూటెడ్ సబ్-ఇన్స్పెక్టర్ (ఎస్సై) గా బోనాల కిషన్ వరంగల్ రేంజ్ పరిధిలో తన పోలీస్ ప్రస్థానాన్ని ప్రారంభించారు. సుమారు 31 సంవత్సరాల సుదీర్ఘ సర్వీసులో ఆయన అత్యంత నిజాయితీ, క్రమశిక్షణ, సాహసోపేతమైన విధి నిర్వహణతో విభాగానికి ఆదర్శంగా నిలిచారు. తన సుదీర్ఘ కెరీర్‌లో ఎలాంటి విమర్శలకు తావులేకుండా, అత్యంత స్వచ్ఛమైన సేవా రికార్డును కలిగి ఉండటం ఆయన ప్రత్యేకత. విధి నిర్వహణలో భాగంగా నాడు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన ములుగు, నర్సంపేట, దుగ్గొండి, భూపాలపల్లి, పరకాల పరిధిలో అసమాన సేవలు అందించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారు. సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హోదాలో టిజిఎన్పీడీసీఎల్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తిస్తున్నారు.

**సీఎండీ మార్గదర్శకత్వంలో మరిన్ని సేవలు.**

"ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ప్రోత్సాహం, మార్గదర్శకత్వ వల్లే ఈ ప్రతిష్టాత్మక పురస్కారం దక్కింది. వారి నేతృత్వంలో సంస్థను మరింత అభివృద్ధి బాటలో తీసుకువెళ్ళడానికి శాయశక్తులా కృషి చేస్తాను. వరంగల్ కమిషనరేట్ పరిధిలో పని చేస్తూ ఈ గౌరవం అందుకోవడం చాలా సంతోషంగా ఉంది." అనీ అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్ అన్నారు.

**అధికారుల హర్షం.. అభినందనల జల్లు**

బోనాల కిషన్ నిరంతర కృషికి, అంకితభావానికి దక్కిన అత్యున్నత గౌరవమిదని పోలీస్ ఉన్నతాధికారులు, విద్యుత్ శాఖ అధికారులు హర్షం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఆయన చూపిన ప్రతిభ మరెందరికో స్ఫూర్తిదాయకమని పేర్కొంటూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# మల్లారెడ్డికి ఉత్తమ సేవా పతకం



అక్షరదర్బార్, హనుమకొండ : విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించిన ఏఆర్ ఎస్సై పి మల్లారెడ్డికి ఉత్తమ సేవా పతకం లభించింది. మల్లారెడ్డి 1991లో కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలో అడుగు పెట్టారు. 2016లో హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు. సమర్థవంతమైన పనితీరుతో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు 2021లో ఆయనకు సేవా పతకం దక్కింది. 2025 డిసెంబరులో మల్లారెడ్డి ఏఆర్ ఎస్సైగా పదోన్నతి పొందారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విశిష్ట సేవలు అందించిన ఆయనకు తాజాగా సోమవారం ప్రభుత్వం ఉత్తమ సేవా పతకాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా పలువురు మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# వైద్యరంగానికి వరప్రదాయినిగా సూపర్

- 80-90 శాతం పూర్తయిన ఆసుపత్రి నిర్మాణ పనులు
- త్వరలోనే అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి..
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



అక్షరదర్బార్, హనుమకొండ: ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల ప్రజలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన ఉచిత, అత్యాధునిక వైద్య సేవలు అందించేందుకు నిర్మిస్తున్న వరంగల్ సూపర్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి పనులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పురోగతి, అత్యాధునిక వైద్య పరికరాల ఏర్పాటు, మౌలిక సదుపాయాలు, రోగులకు కల్పించనున్న వసతులపై సంబంధిత అధికారులతో కలిసి ఆయన సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని మొదటి, రెండో అంతస్తులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి ఫినిషింగ్ పనుల వేగాన్ని అడిగి తెలుసుకున్నారు. సుమారు 19.65 లక్షల చదరపు అడుగుల భారీ విస్తీర్ణంలో నిర్మితమవుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు, భవిష్యత్తులో రాష్ట్ర వైద్యరంగంలోనే ఒక కలికితురాయిగా అవతరించబోతోందని ఆయన పేర్కొన్నారు.

**- సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే పనుల్లో వేగం**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. "ఈ మెగా ప్రాజెక్టు నిర్మాణం 2022లో ప్రారంభమైనప్పటికీ గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అదనపు నిధులు మంజూరు చేయడంతో పనులు ఊపందుకున్నాయి" అని తెలిపారు. ప్రస్తుతం నిర్మాణ పనులు దాదాపు 80 నుంచి 90 శాతం వరకు పూర్తయ్యాయని, ప్రారంభోత్సవానికి ఆసుపత్రి వేగంగా సిద్ధమవుతోందని స్పష్టం చేశారు.

**- అడ్వాన్స్‌డ్ మెడికల్ ఎక్విప్‌మెంట్ సిద్ధం**

ఆసుపత్రికి అవసరమైన అంతర్జాతీయ స్థాయి వైద్య పరికరాలలో ఒక్క ఎంఆర్ఐ స్కాన్ మినహా దాదాపు అన్ని రకాల మెషినరీలు ఇప్పటికే ఇక్కడికి చేరుకున్నాయని, చాలా విభాగాల్లో ఇన్‌స్టాలేషన్ ప్రక్రియ చివరి దశకు చేరిందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఇంటీరియర్ డిజైనింగ్ పనులు కూడా తుది దశలో ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రి కొండా సురేఖ, జిల్లా కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తున్నారని, నాణ్యత విషయంలో కాంట్రాక్టర్లు ఎలాంటి రాజీ పడకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నామని హెచ్చరించారు.

**- హైదరాబాద్‌కు వెళ్లే తిప్పలు తప్పుతాయి**

"ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం రూపాయి ఖర్చు లేకుండా అందుతుంది. గుండె, కిడ్నీ, న్యూరో వంటి క్లిష్టమైన జబ్బుల కోసం హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం ఇకపై వరంగల్ వాసులకు ఉండదు. పొరుగు జిల్లాలకే కాకుండా పక్క రాష్ట్రాల ప్రజలకు కూడా ఇది సంజీవనిలా మారుతుంది. అలాగే, కింది స్థాయి ఉద్యోగాల భర్తీలో స్థానిక యువతకే ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం" అని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.

**గత నిధుల నిర్వహణపై విమర్శలు**

**ఆసుపత్రి నిర్మాణ స్థలానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను గుర్తు చేస్తూ.. ఒకప్పుడు సెంట్రల్ జైలు ఉన్న ఈ ప్రాంతం ప్రజా వైద్యం కోసం ఉపయోగపడటం సంతోషకరమన్నారు. అయితే, గతంలో ఈ ప్రాజెక్టుకు కేటాయించిన నిధుల నిర్వహణపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. ఆనాడు రూ.1100 కోట్ల ప్రాజెక్టు అని గొప్పలు చెప్పి, ఆస్తులను తాకట్టు పెట్టే పరిస్థితులు తేవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ఏదేమైనా ప్రజా ప్రభుత్వం పేదల ఆరోగ్యం కోసం కట్టుబడి ఉందని, త్వరలోనే ఈ ఆసుపత్రి ప్రారంభమై వరంగల్ వైద్యరంగ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.**

# అసలేదో.. నకిలీదేదో!..

- విత్తన అడవిలో 'అన్నదాత' విలవిల!
- పత్తాలేని టాస్క్‌ఫోర్స్ కమిటీలు..
- అక్రమ వ్యాపారులపై పీడీ యాక్ట్ పెట్టాలి
- రైతు పెద్దిరెడ్డి ఆదిరెడ్డి

అక్షర దర్బార్, శాయంపేట : వానాకాలం సాగు సీజన్ ముంచుకొస్తున్న తరుణంలో మార్కెట్‌లో ఏవి అసలు విత్తనాలో, ఏవి నకిలీ విత్తనాలో గుర్తుపట్టలేక గ్రామాల్లోని రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఏటా నకిలీ విత్తనాల బారినపడి శాయంపేట పరిసర గ్రామాల రైతులు లక్షలాది రూపాయలు నష్టపోతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు అక్కడక్కడా దాడులు నిర్వహిస్తున్నా అక్రమ వ్యాపారుల ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదు. కొందరు దళారులు నేరుగా గ్రామాల్లోకి చొరబడి బ్రాండెడ్ పేరుతో తక్కువ ధరల ఆశ చూపి నకిలీ విత్తనాలను రైతులకు అంటగడుతున్నారు. ఈ నకిలీ విత్తనాల వల్ల పంటకు పూత వచ్చినా కాత నిలవడం లేదు. పంటలకు రకరకాల తెగుళ్లు సోకడంతో చీడపీడల నివారణకు అదనంగా పురుగుల మందులు కొట్టాల్సి రావడంతో రైతులకు పెట్టుబడి రెట్టింపవుతోంది. తీరా పంట చేతికొచ్చే సమయానికి చేను ఖాళీగా మిగలడంతో రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు దారితీస్తోందని పత్తిపాక గ్రామానికి చెందిన రైతు పెద్దిరెడ్డి ఆదిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దుక్కులు దున్ని, ఎరువులు వేసి నకిలీ విత్తనాలు నాటాక అవి మొలకెత్తకపోవడంతో పెట్టిన ఖర్చంతా నీటిపాలవుతోందని వాపోయారు. టాస్క్‌ఫోర్స్ అధికారులు కేవలం నినాదాలకే పరిమితం కాకుండా, ముందస్తుగానే విత్తన దుకాణాల్లో తనిఖీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బిల్లులు లేకుండా నకిలీ విత్తనాలు అమ్మే వ్యాపారులపై పీడీ యాక్ట్ కేసులు నమోదు చేసి, షాపు లైసెన్సులను రద్దు చేయాలన్నారు. అధికారులు ప్రతి గ్రామంలో రైతులకు నకిలీ విత్తనాల గుర్తింపుపై అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు.



# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎఫ్ఏసీ ప్రిన్సిపాల్‌గా మహిపాల్‌రెడ్డి

అక్షరదర్బార్, పరకాల: పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎఫ్ఏసీ (ఫుల్ అడిషనల్ ఛార్జ్) ప్రిన్సిపాల్‌గా టి. మహిపాల్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించిన కె. సంపత్‌కుమార్ పదవీ విరమణ చేయడంతో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆయన స్థానంలో మహిపాల్‌రెడ్డికి ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ అధ్యాపకులు, తల్లిదండ్రుల సహకారంతో కళాశాల సర్వతోముఖాభివృద్ధికి శ్రమిస్తానని చెప్పారు. కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్ల పెంపునకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.




# చంద్రమౌళి చిత్రపటానికి బీఆర్ఎస్ నేతల నివాళి

- మాజీ సర్పంచ్ మణిగాల సమ్మయ్య కుటుంబానికి పరామర్శ

అక్షరదర్బార్, ఐనవోలు : ఐనవోలు మాజీ సర్పంచ్ మణిగాల సమ్మయ్య తండ్రి చంద్రమౌళి దశదినకర్మ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ప్రముఖులు హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి పాల్గొని, చంద్రమౌళి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం మణిగాల సమ్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ బండి రజనీకుమార్, రాజు, మోహన్, చందర్‌రావు, ఉస్మాన్, మహేందర్, అశోక్, కొమురయ్య పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లతోనే పేదల 'సొంతింటి' కల సాకారం

- కేతరాజు స్వాతి దశరథం దంపతుల గృహప్రవేశంలో ఎమ్మెల్యే గండ్ర




అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారానే నిరుపేదల సొంతింటి కల నెరవేరుతోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కేతరాజు స్వాతి దశరథం దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దశాబ్దాలుగా సొంత ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు పక్కా ఇల్లు కట్టించి ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందన్నారు. ఇది ప్రజా సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ రఫీ, మొగుళ్లపల్లి సర్పంచ్ చాట్ల విజయ రవీందర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, స్థానిక నాయకుడు తక్కల్లపల్లి రాజు, ఎంపీడీవో సురేందర్ గౌడ్, తహసీల్దార్ సునీత, పంచాయతీ కార్యదర్శి నరేష్ పాల్గొన్నారు.

అక్షర దర్బార్



## మరిపెడలో ముమ్మర వాహన తనిఖీలు

- మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు
- అదనపు ఎస్సై ప్రభాకర్ రెడ్డి హెచ్చరిక

అక్షరదర్బార్, మరిపెడ : మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక కాకతీయ కళాతోరణం సమీపంలో పోలీసులు సోమవారం ముమ్మర వాహన తనిఖీలు చేపట్టారు. అదనపు ఎస్సై ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక తనిఖీల్లో.. అటుగా వెళ్తున్న వాహనాలను ఆపి డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేశారు. అలాగే వాహనదారుల డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్ తదితర పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్సై ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రయాణికులు, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించినప్పుడే సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోగలరని సూచించారు. ఎవరూ కూడా మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఏఎస్సై మంగ్య నాయక్‌తో పాటు మరిపెడ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దాడి కేసు నిందితుడికి 14 రోజుల రిమాండ్

- పరకాల సబ్ జైలుకు తరలింపు
- శాయంపేట ఎస్సై జె. పరమేశ్వర్

అక్షర దర్బార్, శాయంపేట : పాత కక్షల నేపథ్యంలో ముందస్తు పథకం ప్రకారం ఓ వ్యక్తిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన కేసులో నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు శాయంపేట ఎస్సై జె. పరమేశ్వర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. బాధితుడి ఫిర్యాదు మేరకు శాయంపేట పోలీస్ స్టేషన్‌లో నమోదైన దాడి కేసులో, స్థానికుడైన మారేపెల్లి రాహుల్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిని పరకాల ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సాయి శరత్ ముందు ప్రవేశపెట్టగా.. న్యాయమూర్తి అతనికి 14 రోజుల రిమాండ్ విధించారు. కోర్టు ఆదేశాల ప్రకారం నిందితుడు మారేపెల్లి రాహుల్‌ను పరకాల సబ్ జైలుకు తరలించినట్లు ఎస్సై జె. పరమేశ్వర్ వివరించారు.

## స్వతంత్ర భారతంలోనూ రైతుకు దక్కని పంట గిట్టుబాటు ధర

### రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పించిన ఎంసీపీఐ (యూ) నేత మహమ్మద్ రాజా సాహెబ్

అక్షరదర్బార్, నర్సంపేట (జూన్ 1): కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల దేశంలోని సామాన్య ప్రజలు, రైతులు, కార్మికులు, నిరుద్యోగులు తీవ్ర ఆర్థిక, సామాజిక సవాళ్లను ఎదుర్కొంటున్నారని ఎంసీపీఐ (యూ) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ ఆరోపించారు. శనివారం పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు భారత రాష్ట్రపతికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహసీల్దార్ ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా రాజా సాహెబ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా రైతులకు పంట గిట్టుబాటు ధరలు కల్పించకపోవడం పరిపాలన వైఫల్యానికి నిదర్శనమన్నారు. కేంద్రం విద్యావ్యవస్థను నాశనం చేస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తోందని, దీనివల్ల బడుగు బలహీన వర్గాలు ఉన్నత విద్యకు దూరమై నిరుద్యోగులుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎల్లబోయిన రాజు, రైతు సంఘం నాయకుడు కామ్రేడ్ పేరబోయిన ఐలోని, మండల కమిటీ సభ్యులు కామ్రేడ్ పకీడే చందర్ రావు, పేరబోయిన చేరాలు పాల్గొన్నారు.



# నేడు ఆవిర్భావ వేడుకలు

- పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న మంత్రి పొంగులేటి
- అమరవీరుల త్యాగస్ఫూర్తికి నివాళిగా వైభవంగా నిర్వహణ
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన జిల్లా యంత్రాంగం



అక్షరదర్బార్, హనుమకొండ : తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమాన పోరాట ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఈ వేడుకలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. వేడుకల నిర్వహణకు సంబంధించి సభా వేదిక, అతిథుల ఆసన వ్యవస్థ, సాంస్కృతిక కార్యక్రమాల వేదిక, ప్రదర్శన స్టాల్స్, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్, తాగునీరు, విద్యుత్ తదితర అన్ని సౌకర్యాలను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేశారు.

**అధికారిక కార్యక్రమాల షెడ్యూల్**

ఉదయం 7.40 గంటలకు హనుమకొండ అదాలత్ సర్కిల్‌లోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుష్పాంజలి ఘటించి, నివాళులర్పిస్తారు. 7:58 గంటలకు హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ముఖ్య అతిథి చేతుల మీదుగా జాతీయ పతాకావిష్కరణ జరుగుతుంది. 8:01 గంటలకు జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతాలాపన ఉంటుంది. 8:05 గంటలకు ముఖ్య అతిథి పరేడ్‌ను పరిశీలిస్తారు. 8:15 గంటలకు జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రగతి నివేదికపై రాష్ట్ర మంత్రి ప్రసంగిస్తారు. 8:30 గంటలకు పోలీస్ సిబ్బందిచే పరేడ్ మార్చ్‌పాస్ట్ నిర్వహిస్తారు. 8:35 గంటలకు తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానిస్తారు. 8:40 గంటలకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. 8:50 గంటలకు వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాల్స్‌ను మంత్రి, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి సందర్శిస్తారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ ఉద్యమకారులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు.

**విద్యుత్ కాంతులతో జిగేల్మంటున్న కలెక్టరేట్**

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ భవనాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. రాత్రివేళల్లో ఈ భవనం విద్యుత్ కాంతులతో వెలుగులు విరజిమ్ముతూ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. మంగళవారం ఉదయం 7 గంటలకే జిల్లా కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించనున్నారు. అమరవీరుల త్యాగాలకు వందనం చేస్తూ, ప్రగతి సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తూ జిల్లావ్యాప్తంగా ఈ వేడుకలను పండుగ వాతావరణంలో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## పర్నేం మల్లారెడ్డి కుటుంబానికి సోదా రామకృష్ణ పరామర్శ

అక్షరదర్బార్, పరకాల : నడికూడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ పర్నేం మల్లారెడ్డి అత్త యశోద ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా యశోద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆయన, శోకసప్తప్త కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కష్టకాలంలో కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు పసుల రమేష్, బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు, నాయకుడు జెమిని పాల్గొన్నారు.





## అంతిమయాత్రలో 'పోలీస్' బంధం

- డ్రైవర్ పాడె మోసిన ఎస్సైలు!
- మానవత్వాన్ని చాటుకున్న దామెర ఖాకీలు..
- తాత్కాలిక డ్రైవర్ రాజ్ కుమార్ ఆకస్మిక మృతి

అక్షరదర్బార్, దామెర (జూన్ 1): దామెర పోలీస్ స్టేషన్‌లో తాత్కాలిక డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న మదారపు రాజ్ కుమార్ (32) ఆదివారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సైలు అశోక్, రమేష్, ఏఎస్సై యాకయ్య మరియు పోలీస్ సిబ్బంది తక్షణమే ఆయన నివాసానికి చేరుకొని భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సోమవారం నిర్వహించిన రాజ్ కుమార్ అంత్యక్రియల్లో పోలీసులు అంతా తామై వ్యవహరించారు. ఖమ్మం జిల్లా సరిహద్దుల్లోని అంత్యక్రియల వేడుకలో ఎస్సైలు అశోక్, రమేష్, ఏఎస్సై యాకయ్య, ఇతర సిబ్బంది స్వయంగా రాజ్ కుమార్ పాడెను తమ భుజాలపై మోసి శ్మశానవాటిక వరకు నడిచి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. సుమారు ఐదు గంటల పాటు సాగిన అంత్యక్రియల అంతిమ సంస్కారాల ప్రక్రియ ముగిసేవరకు ఉండి శోకసప్తప్త కుటుంబ సభ్యులకు కొండంత అండగా నిలిచారు. మండల ప్రజలతో రాజ్ కుమార్‌కు మంచి అనుబంధం ఉండటంతో ఆయనను చివరిసారి చూసేందుకు స్థానిక ప్రజాప్రతినిధులు, స్నేహితులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కన్నీటి నివాళులర్పించారు.

# ముగిసిన సరస్వతి పుష్కరాలు

- ముగింపు వేడుకల్లో పాల్గొన్న మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- 'కాళేశ్వర వైభవం' పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రముఖులు
- పన్నెండు రోజులపాటు వైభవంగా సాగిన పుష్కరాలు
- చివరి రోజు పోటెత్తిన భక్తులు..
- పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ

## కాళేశ్వర క్షేత్రంలో ఆధ్యాత్మిక వెల్లువ

అక్షరదర్బార్, కాళేశ్వరం : మహా పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో గత 12 రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా సాగిన సరస్వతి అంత్య పుష్కరాలు మంగళవారంతో ముగిశాయి. మే 21న ప్రారంభమైన ఈ పుష్కరాల ముగింపు వేడుకలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లతో పాటు పలువురు శాసనసభ్యులు, ఉన్నతాధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. చివరి రోజున కాశీ పండితులచే నిర్వహించిన సరస్వతి నవరత్న మాలా హారతి, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు 'కాళేశ్వర వైభవం' పుస్తకాన్ని ఆవిష్కరించారు.

– చరిత్రలో నిలిచిపోయేలా పుష్కరాల నిర్వహణ

ముగింపు సభలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, గత ఆది పుష్కరాలను, ఇప్పటి అంత్య పుష్కరాలను అధికార యంత్రాంగం సమన్వయంతో అద్భుతంగా నిర్వహించిందని హర్షం వ్యక్తం చేశారు. "చరిత్రలో నిలిచిపోయేలా సరస్వతి పుష్కరాలను ప్రభుత్వం మొదటిసారిగా అధికారికంగా నిర్వహించి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక జీఓ ద్వారా రూ.200 కోట్లు మంజూరు చేశారు. ప్రతి ఏటా ఇక్కడికి వచ్చే లక్షలాది భక్తుల సౌకర్యార్థం కాశీ పండితులచే హారతి ఇప్పించి, అందరికీ మంచి జరగాలని సరస్వతి మాతను, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని వేడుకున్నాం" అని ఆయన తెలిపారు.

**అంగరంగ వైభవంగా ముగింపు**

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానంలో చివరి రోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంత్రి శ్రీధర్ బాబు, సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపించారని, వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఈ క్షేత్రం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని కాంక్షించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే, విప్ విజయ రమణ రావు మాట్లాడుతూ సీఎం, మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మంజూరైన రూ.200 కోట్లతో క్షేత్రాన్ని అభివృద్ధి చేశామని, ప్రభుత్వం అధికారికంగా ఏర్పాట్లు చేయడం వల్ల భక్తులు ప్రశాంతంగా దర్శనాలు చేసుకున్నారని తెలిపారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ చరిత్రాత్మక కాళేశ్వర ఆలయానికి రూ.200 కోట్లు, రాబోయే గోదావరి పుష్కరాలకు రూ. 1000 కోట్లు మంజూరు చేయడం సీఎం రేవంత్ రెడ్డి ముందుచూపుకు నిదర్శనమన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ యమధర్మరాజు తపస్సు చేసిన, శ్రీరాముడు నడయాడిన ఇంతటి గొప్ప పుణ్యక్షేత్ర వైభవం మీడియా విస్తృత ప్రచారంతో నేడు ప్రపంచానికి తెలిసిందని, విదేశీయులు సైతం వచ్చి పుష్కర స్నానాలు ఆచరించడం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గతానికి, ఇప్పటి కాళేశ్వరానికి ఎంతో తేడా ఉందన్నారు. త్రివేణి సంగమంలో తాను పుష్కర స్నానం ఆచరించడం అదృష్టంగా భావిస్తున్నానని, ఇక్కడి స్మృతులు మరువలేనివని చెప్పారు.



**మాస్టర్ ప్లాన్‌కు శంకుస్థాపన**

దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, సరస్వతి పుష్కరాల కోసం ప్రభుత్వం రూ.60 కోట్లు మంజూరు చేసిందని, ఏడాది కాలంలోనే ఘాట్ల నిర్మాణం, మరుగుదొడ్లు, తాగునీరు, మ్యూజియం వంటి శాశ్వత నిర్మాణాలు చేపట్టామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రూ.200 కోట్లతో కాళేశ్వరం మాస్టర్ ప్లాన్‌కు శంకుస్థాపన చేశారని తెలిపారు. అలాగే, వచ్చే ఏడాది జరగబోయే గోదావరి పుష్కరాల కోసం బాసర నుండి భద్రాచలం వరకు ఉన్న ఆలయాల అభివృద్ధికి రూ.1000 కోట్లు మంజూరు చేసినట్లు ఆమె వెల్లడించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, 12 ఏళ్లకోసారి వచ్చే ఈ పుష్కరాలు జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు గర్వకారణమన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, అన్ని శాఖల సమన్వయంతో 12 రోజుల పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా నిర్వహించామన్నారు. చివరి రోజు పుష్కరాలకు భక్తులు పోటెత్తారు. గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించి కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు.







## అర్హులందరికీ తక్షణమే 'చేయూత' పింఛన్లు అందించాలి

**వికలాంగుల సంఘం నాయకుడు పుల్ల మల్లయ్య డిమాండ్**



అక్షర దర్బార్, చిట్యాల (జూన్ 1): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 2వ తేదీ నుండి పంపిణీ చేయనున్న 'చేయూత' ఆసరా పింఛన్లను, దరఖాస్తు చేసుకున్న అర్హులైన వికలాంగులతో పాటు ఇతరులందరికీ ఇచ్చి ఆదుకోవాలని వికలాంగుల సంఘం నాయకుడు పుల్ల మల్లయ్య కోరారు. సోమవారం చిట్యాల మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో తినడానికి తిండి, ఉండటానికి సరైన గూడు లేక వృద్ధులు, వికలాంగులు, వితంతువులు అనేక సామాజిక, ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను సంబంధిత అధికారులు త్వరితగతిన పరిశీలించి, అర్హత గల ప్రతి ఒక్కరికీ పింఛన్ మంజూరు చేసి ఆర్థిక భరోసా కల్పించాలని పుల్ల మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పేదల గృహసీమ.. నెరవేరిన 'ఇందిరమ్మ' కల!

**నైన్‌పాక, కైలాపూర్‌లో 24 నూతన ఇళ్ల ప్రారంభోత్సవం**

అక్షర దర్బార్, చిట్యాల : ప్రభుత్వం నిరుపేదల ఆత్మగౌరవం కోసం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను చిట్యాల మండలంలోని నైన్‌పాక, కైలాపూర్ గ్రామాల్లో సోమవారం సంబరంగా ప్రారంభించారు. నైన్‌పాక సర్పంచ్ నక్క భాస్కర్ యాదవ్, కైలాపూర్‌లో ఏఎంసీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, ఎంపీడీవో జయశ్రీలతో కలిసి సర్పంచ్ కొడారి ఓదెలు ఈ ఇళ్లకు రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాలు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నక్క భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ.. నైన్‌పాక గ్రామానికి మొత్తం 26 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, అందులో 24 ఇళ్ల నిర్మాణాలను ఇప్పటికే పూర్తి చేశామన్నారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర నారాయణరావు అందించిన ప్రత్యేక సహాయ సహకారాలతోనే ఈ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం ఇళ్ల యజమానులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.



ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సౌమ్య, పంచాయతీ కార్యదర్శి అజ్మీర బేగం, ఉపసర్పంచులు గడ్డి రాములు, చింతల లక్ష్మి–సదానందం, వార్డు సభ్యులు కంకనాల శంకర్, నూక రజిత, పెండేల బిక్షపతి, మాజీ ఎంపీటీసీ కట్టేకోళ్ళ రమేష్, రాయరాకుల మొగిలి, గుట్ల మొగిలి, తోట్లా రాజయ్య, ఎల్లబోయిన శివకుమార్ పాల్గొన్నారు.